# విడిజోడు

మంచ రామారెడ్డి

ఆ నాడు అలంపురానికి 'హైదరాబాదు ఆంధ్ర సారస్వత పరిషత్తు వారి సప్తమ వార్షికోత్సవాలకు వెళ్ళే నాడు గూడా అంతా సర్దినాకా ఒక చేసంచి ఎక్స్ట్రా ఇవ్వమన్నాను మా యింట్లో. "మూటాముల్లె అంతా అయింది ఇంకే మున్నయ్ పెట్టడానికి" అంది మా ఆవిడ.

"ఆఁ చెప్పులు..." అన్నాను ప్రయాణం తొందరలో కోపంగా.

"అవునేమో ఆ స్థిరాస్తి రక్షణ ఒకటుందిగదా! ప్రొద్దస్తమానమూ పుస్తకాలు తిప్పి వేయడమే, మాపంతా చదువే, ఇంతకూ మరుపును విరిచే విజ్ఞానమంటూ అంటక పోయె మీకు. చీటికి మాటికి చెప్పులు కొనడమన్నా తప్పేది" అని వంట ఇంట్లోంచి వస్తూంది జవాబు.

"ఆఁ అది అవసరమనిపించేసరికి నీకు రాళీనామా పెట్టి ఎరుక మరుపుల కరిగించే ఏ వేదాంతికో శిష్యుణ్ణి కావలసిందే" అంటూ అవలబడి వెళ్ళిపోయాను.

అలంపురంలో జరిగిన సమావేశాలలో కథక సమ్మేళనం ఒకటి. ఆ కథకులలో ఒకరు వ్యక్తిపరిచయం లేదుకాని, ఒకరు కాలుకురాని పాత చెప్పులకథ ఒకటి చదివారు. పాదరక్షుల ఇతిహాసంగదా! పర్వాలేదురా! నా మతిమరుపుకు ఏదో మార్గం దొరుకుతుంది. అని సావధానంగా విన్నాను సారాంశమేమంటే ఒకదానికి కప్పూ, రెండవదానికి ఉంగరమూ, తెగిన జోడుతో పరిచిత వ్యక్తుల మధ్య ఎంత చలాకీగా మెలగుతూ వచ్చినా అవమానం తప్పింది కాదని తేలింది. కాని, నా మతిమరుపుకు మార్గం దొరకలా, ఏమిట్రా! కొత్తకొత్త జోళ్లు కొనే అలవాటు నాది. పాతవికూడా పారేయని ఉద్దేశం ఈయనది; అనే అభిప్రాయ భేదంతో అన్నసత్రంలో కలిసినపుడు "కావ్యప్రయోజనము ఆనందమూ, ఉపయోగమూ, అంటు రెండువిధాలు కావున మీకథ ఆనందావేశంలో రెండవదాన్ని గోలుపోయిం"దని ఆయనతో ముగమాటము లేకుండా నలుగురిలో అన్నాను.

నా చిన్ననాటి మాట. భజనఅంటే పెద్ద సరదాగా ఉండేది. చుట్టపు చూపుగా వెళ్ళిన ఒక గ్రామంలో ప్రొద్దుపోక హనుమద్దేవాలయం వద్ద జరిగే ఆకుపూజ చూడడానికై పోయాను, అడుగుల భజన జోరుగా సాగుతూంది. మద్దెలకాడు ఎవరో మామంచి రేటుకాడు, మాలనున్న మానవులకి గూడా ముద్ది రెగికే అంత హుషారుగా వాయిస్తున్నాడు. కుప్పలుగా విడిచిన చెప్పులలో నా జోడూ వదలి, ఎగురుడామను ఉత్సాహంతో అందరిలో కలిశాను. అంతా ముగిసినాక గోవిందలు పెట్టి ప్రసాదం పంచారు, నేనుగూడా "గోవింద యనుకుంటు కొబ్బెరను తినుకుంటు నారాయణనుకుంటునములుకుంటూ" ముద్ద పిడుకల కుప్పలా పడియున్న చెప్పుల కుప్పదగ్గితికి వచ్చాను. కాళ్లకు కన్నులేక వంగిచూచాను. అన్నీ గూడలూడిన బోడచెప్పులూ, కప్పులు తెగిన దొప్ప చెప్పులూ, మడమలరిగిన చెప్పులూ, ముంజె ముక్కలు ముడిచిన చెప్పులూ, పక్కలన్నా మురికి చూడనొల్లని ముక్క చెప్పులూ, దిగదుడుపులకు గూడాపనికిరాని పాతచెప్పులూ, చిన్నచిన్న చెప్పులూ, పెద్దపెద్ద చెప్పులూ, ముద్దముద్ద చెప్పులూ, మొద్దు, మొద్దు చెప్పులే పడియున్నవి కాని, నా ముద్దుముద్దు చిన్న పట్నం చెప్పులు లేవు.

"ఏమలా తడుములాడుతున్నావు?" అని వెనుకాల ఒకరు. అపుడు నేను—

"అప్పావిమని చెప్పేదు
ఇప్పరిదేవళముపద్ద హీనుండెవడో
లప్పలటువంటి చెప్పులు
గప్పున నే లేపె............"


అని తికమకపడి తిట్టుకవిత్వధోరణిలో పడ్డాను. కానీ అగుపడ్డ అందానికి ఆసపడడం మానవస్వభావాల్లో ఒకటిగదా! ఆకర్షణీయమైన ఆ నా జోడు ఏ అమాయిక హృదయానికి అపహరణ విద్య నేర్పిందో! అని నామట్టుకు ఈనాడు భావిస్తాను.

నాటినుండి మావాళ్ళకు నేను చెప్పులు మరచివస్తాననే నమ్మకమూ, కొనే అధికారముగాని అర్థముగాని నాచేతిలో లేకపోవడమూ, కారణంగా నాగతి అంతగానే ఉండింది.

"గోధుమరంగు మనిషివి; తెల్లగ కొంగ రెక్కల్లాంటి పంచెలు, ఈరకాను రుద్దిన నల్లటి శెడావులు (పలుచనిచెప్పులు) చేయించుకో బావా నీకాళ్ళకు ముద్దొస్తవి" అన్నది మా మరదలు ఆమధ్యన ఒకసారి సౌందర్యోపాసనోత్సుకమైన ఆ లలితహృదయంలోనుంచి వెలువడిన మృదువాక్యం కమ్మని కవిత్వంలా నన్నాకర్షించింది. ఆ వర్ణనకు పొంగిపోయి నిజంగా నేనెంత సొగ్గా తయారౌతానో అప్పటికి అనుకొని పరీక్షలకు వెళ్ళిన సందర్భంలో పట్నంలో బ్లాక్ పాలిష్మయమైన జోడొకటి కొని తెచ్చాను. షికారుచేస్తూ పంచె సింగులకింది పాదరక్షుల సొగసూ, మా మరదలి మధురవాక్యమూ, స్మృతిపథంలో ఐక్యంచేసుకొని అప్పుడప్పుడు సంతోషించేవాణ్ణి.

"కొత్తగా మతంలో చేరినవాళ్లకు పంగనామాలు మహావిస్తారం" అన్నట్లు పోలీసు యాక్షను తరువాత ప్రజలు మా ప్రాంతంలో


యుద్ధానికి ముందు ధరలకే



| | | | |
|---|---|---|---|
| 4 జ్యూయల్సు | 5 సం॥ పూచీ | రు. | 17/- |
| 5 జ్యూయల్సు | ,, | రు. | 30/- |
| 7 జ్యూయల్సు | ,, | రు. | 35/- |
| 15 జ్యూయల్సు | ,, | రు. | 40/- |

కా॥గో. రు. 3/- పోస్టేజి రు. అదనం.

GARRETTE & Co.,
(A W) P. B. 6756, Calcutta-7.

చాలా కాలానికి కన్పించిన స్నేహితునితో:

"అరేభాయీ! యింకా సుశీల మీద విరహగీతాలు వ్రాస్తున్నావురా?"

"అబ్బే లేదురా—మానేశా"

"ఏం? ఏమన్నా పేచీ వచ్చిందా?"

"పేచీ ఎందుకురా! పెళ్ళి చేసుకుంటే!"

—వి. లక్ష్మణశాస్త్రి, విజయవాడ.

నా వెంట ఉపకేశువ బాంధవులు కొందరు.

మున్నూరు రూపాయిలు పోయి, మూతి మీది మీసము పోయి, సోమయాజులు అనే పేరురాని నంబి నర్సయ్యలాగా తయార య్యాను.

"లొల్లలో నీవొకనివి సదరవోయ్" అని ఒక ఉపదేశం అందింది.

శీఘ్రబుద్ధిలో సైచ్యమని భావించక ఒక క్యాన్వాజు బూట్లజోడు లావారసుగా ఉంటే తగిలించుకొని వెళుతున్నాను. బహుశా అవి మత్పూర్వదరకు గృహీత చోరాగ్రేసర చక్రవర్తివే అయుండాలి.

మూడడుగు లేశానో లేదో నా బూటు కాళ్ళను భూదేవి ముద్దాడుకొంది ఏమిరా! అని చూచాను. అడుగుభాగంలో ఐ జీ. రూపాయి అంత అరిగిన తూట్లు. తోడి వాళ్ళు గొల్లున నవ్వారు.

ఇదేమిరా కుడిదిపోయి ఎడమది ఉండడ మేమిటి? అనుకున్నాను. కాని, తంత్రం మొదలు తండ్లాటవరకూ దానితో మనకు నిత్య సాన్నిహిత్యం. దానికిచ్చిన ప్రత్యేక గౌరవానికి కృతజ్ఞతా సూచకంగా నిలిచిం దేమో! కాని, రామాయణ రచనకు కారణ భూతమైన క్రౌంచంవలె, జోడు చెడసిన స్థితిలో నాలో ఎంతో భావ వైక్లవ్యాన్ని కలిగించింది దాని ఔదాసీన్యం.

తిరిగి బరిగాళ్ళ భాగ్యం బట్టింది.

నిప్పులమీది బూడిదను గూడా నీదెంతకీ అనే గ్రీష్మాతపంలో భీష్మించిన భూ రజంతో ఎంత కాలమంటూ ఏగుతాం.

"చెప్పులన్నా గుట్టకపోతివి మనిగా!" అని ఒక మేతరి నడిగాను.

"తోలు దొరికేది తిప్పలయింది దొరా

# ★ విడిజోడు ★

గాంధేయులను గౌరవించడం ఎక్కువైంది. ఆ రోజుల్లోనే మా జిల్లా కాంగ్రెసు అధ్య క్షునికి జరిపిన ఘన సన్మాన సభ యొకటి.

మాలో కొందఱితోపాటు నేనూ సభలో చదువాలనే ఆదుర్దాతో రెండు పద్యాలు అల్లుకొని, కార్యదర్శిని బ్రతిమిలాడి బామిలాడి నా పేరు ప్రోగ్రాములో వ్రాయించుకొని, పరిశుభ్రంగా పరిచిన వేదికగదా అని, పాదరక్షలు దిగవిడి పైకి వెళ్ళాను.

సభా కార్యక్రమముసాగింది నా నెంబరు కూడా దాటింది. ఆ కార్యకర్త ఎవరో నాకు సమయమివ్వడు నేనెవ్వరో! ఎక్కడి కమ్యూనిష్టు ఉపన్యాసం కొడతానో! అన్న భయమట ఆతనికి. ఇక నాకా భక్తి సభ మీద, చిత్తము చెప్పులమీద. తీరా కృతజ్ఞత లర్పించేవరకువచ్చి చిన్నపుచ్చె తోలాడు ఆ కార్యకర్త నన్ను. నలుగురితోపాటు నేనులేచి సభలో గౌరవం సంపాదించుకో పోతిమిగదా! అనే పిచ్చిభ్రమతో నిరా శగా వేదిక దిగి చూశాను. ఏమి చెప్పాలి, చెప్పులజాడ మీరూహించుకో నేరుంటారు.

ఛాన్సు దొరకనందుకు చింతించకు "కర్మణ్యే వాధికారస్తే మాఫలేషు కదా చన" అని శాంతివచనంగా గీతావాక్యం చెప్పాడు మా శర్మ. "అద్దెకు వడ్ల ఆశకు పోతే తూమెడువడ్లు దూడ మేసినట్లు" ఉంది.

"జరుగుతుంటవోయ్ మస్తుగ "పండిట్ జీకే చప్పల్ పార్" అనే విషయం గూడా ఎ. ఐ. సి. సి. వార్తలలో ఒకటిగా చది వాను అనీ

"పోతే చెప్పుంబాయెపోరా" అనీ

"బాగుంటయి పావోయ్ ఎండాకాలం ఉమ్మరం వేయకుండా" అని ఒక విచిత్ర సమాధానం

"చెప్పులదొంగ వడ్డకునిలాగా ఎక్కడ సంగ్రహించావురా? ఈ పిట్టకూళ్ళలాంటి పాత జాతాలు" అని ఒక వెక్కిరింపు

అప్పటికి వైరాగ్యం కలిగి ఆ మహా త్యాగం అక్కడే చేసి ప్రస్థానించాను.

మళ్ళీ బుద్ధి. సభలూ, సమావేశాలూ, నాటకాలూ, బూటకాలూ, పెళ్ళిళ్ళూ, పేరంటాలూ, అంటే హోళీ పండుగలో తిరిగినట్లు పాతసరుకుతో బయలుదేరా ల్సిందే.

రసము సామాజిక నిష్ఠమా? నాట్య నిష్ఠమా? అని మాలో కొందరికి వాదోపవా దాలు. అటు కొంతా ఇటు కొంతా నేర్చిన అర్థవిజ్ఞానంతో నేనూ కొంత కల్పించుకొని మాటలాడేవాణ్ణి. ఈ పిచ్చి ముదిరింది. వీలైతే డ్రామాలలో ఆడి ఈ సమస్యను రంగస్థల పరిచయంతో తేల్చుకోవాలనీ, సినిమాలు తరుచూ చూడాలనీ, జిజ్ఞాస అంకురించింది.

ఇది కారణంగా మాజట్టితో ఒక నాటక సమాజానికి ప్రేక్షకులమై ఎద్దుబండిలో వెళ్ళి తిరిగివస్తూ మేము పూర్వము విన్నంత ఘనప్రదర్శనంగా అది లేకపోవడమూ, తత్సమాజ చర్చకు సంబంధించిన గప్పా లలో చెప్పాలను మరచిపోవడమూ, అందులో ఒకటి ఆగ్రహించి అంతర్ధానము కావడమూ, అన్వేషించగా ఎడమ రక్షు మాత్రము నిద్రమబ్బులో తలగడగా ఉప యోగించిన మా మిత్రుని తలక్రింద దొరక డమూ


# అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రములో అధికముగా చక్కరపోవుట అతిమూత్రవ్యాధిఅంటారు. (Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు అసన్నమౌతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇన్జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్జెక్షన్ల గుణము వున్నంతకాలము మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణా లలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రము బయలు వెడలటము. దురద మొదలైనవి ఈ వ్యాధి ముదిరితే రాచ పుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స, దీన్ని వాడటం వల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రములో చక్కెర తగ్గించి అత్యధికమూత్రము గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది. దీనికి పత్యం లేదు. ఇన్జెక్షన్లు అవ సరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కర పత్రానికి వ్రాయండి ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రిసెర్చి లేబరేటరీ,

పోష్టుబాక్సు నం. 587, కలకత్తా (A. P. W)


## విడిజోడు

యాసంగిలోండాలకే యాసారుకున్నాం" అన్నాడు.

"అల్లైందు కయ్యిందిరా?"

"పసులకు ఏం నొప్పులున్నంగ చస్తుండ వయ్యా! నూ స్తలేవూ!"

ఓరీ నీ దుంపదెగా! పసులకు రోగాలు వద్దూ, నాకు నీ కొత్తచెప్పులువద్దూ, అను కొని ఈనిన బఱ్ఱెకు దిష్టికొట్టకుండా కట్టి విడిసిన పాతచెప్పు ఒకటి మా యింట్లో దొరి






నేను మధ్యాహ్నము పుస్తకములతో హాయిగా కాలక్షేపము చేద్దామని అనుకొంటిని. కాని ఆలాగున జరుగలేదు. మా ఆయన తన పైఅధికారిని రాత్రి భోజనమునకై ఇంటికి తీసుకొని వచ్చుచున్నట్లు ఆఫీసు నౌకరు ద్వారా చీటీ పంపారు. ఏమైనా పిండి వంటలను తయారుచేద్దామనుకుంటే వ్యవధి లేదు. నాకేమియు తోచకుండ యుండినది. ఆ సమయమున దైవవశాత్తు తపాలావాడు ఒక డాల్డా వంట పుస్తకమును నాకు అందచేసాడు. అప్పుడు నాకు ప్రాణము వచ్చింది. అందులో విశేషమైన పదార్థములను తయారుచేయు పద్ధతు లుండినవి తక్షణమే డాల్డా వనస్పతిని వాడి అనేక విధములైన పదార్థములను సకాలములో తయారుచేసి సిద్ధముగా నుంచాను.



ఈ విందు పైఅధికారిని చాల తృప్తిపరచింది. మా ఆయనకూడ చాల సంతోషించారు. డాల్డా వనస్పతి ఆహారములోని రుచినంతటిని తీసుకొనివచ్చును. ప్రతిదినము మనము తిను పదార్థములు కూడ క్రొత్తగాను, రుచికరముగాను నుండును. వండుటకు, వేపుటకు, పోపువేయుటకు, తీపి పదార్థములను తయారుచేయుటకు డాల్డా వనస్పతి దివ్యమైనది. అందులో ఇప్పుడు విటమినులు ఎ, డి కూడ యున్నవి. బజారునుండి మూతలు తెరువబడిన డబ్బాలలో అమ్మబడు క్రొవ్వుపదార్థములను కొనుట ప్రమాదకరము. ఇవి ఎంత ఎక్కువ ఖరీదు గలిగియున్నప్పటికి కల్తీ జేయబడవచ్చును. మరియు దుమ్ము, ఈగలు వాటిలో చొరుటకు వీలుండుటవలన మన ఆరోగ్యము చెడును.


సరియైన ఆరోగ్యమునకై ఆహారములో ప్రతివానికి కావలసిన శుద్ధ క్రొవ్వుపదార్థమును డాల్డా వనస్పతి నిచ్చును. గాలికూడ చొరవకుండ సీలుచేయబడిన డబ్బాలోనుండు డాల్డా వనస్పతినే ఎల్లప్పుడు కొనండి. అది అందరు కొనుటకు వీలుగా 10 పౌనులు, 5 పౌనులు, 2 పౌనులు మరియు 1 పౌను డబ్బాలలో అమ్మబడుచున్నది. ఒక డబ్బాను ఈవేళే కొనండి.



ఇంగ్లీషు, హిందీ, తమిళము మరియు బెంగాలీ భాషలలో బొమ్మలతోగూడిన డాల్డా వంట పుస్తకము దొరకుచున్నది. 300 వంట పద్ధతులు, వంటగృహము, ఆహారము మొదలైన వాటిగురించి సూచనలు అందులో నున్నవి. దాని ఖరీదు 2 రూపాయలు మాత్రమే. 12 అణాలు తపాలా ఖర్చు వేరే

మీ పుస్తకమునకై ఈవేళే క్రింది అడ్రసుకు వ్రాయండి:

ది డాల్డా అడ్వైసరీ సర్వీస్
పోస్ట్ బాక్స్ నంబరు 353,
బొంబాయి 1




చెట్టుతోనున్న
డబ్బాకై చూడండి

# డాల్డా వనస్పతి

వంటకు దివ్యమైనది — ఖర్చు తక్కువ

HVM. 210-X52 TL

"డాక్టర్ గారు! నేను పావలా కాసు మింగేశానండి"

"ఎప్పుడు మింగావు?"

"నాలుగురోజులౌతుందండి"

"అప్పుడెందుకు రాలేదు?"

"అప్పుడు డబ్బు వుందండి. ఇప్పుడు లేదండి"...

—కె. కోటి, గుంటూరు.

* * *

సైన్సుమాస్టారు: సోమూ ! నీరు మంచుగడ్డగా మారేటప్పుడు జరిగే మార్పు ఏమిటి?

సోమూ : ధరసార్, ధర.

(సాంబశివరావు—తెనాలి.)

కించుకొని, ఇంతవరకూ ఏకాంత సమాధిలో ఉన్న రఘాదత్తునికి పోలికగా కట్టించుకొని ఏదో దినాలు దొల్లేస్తున్నాను.

కుండ మూస్తాం, చాట మూస్తాం, నోరు మూస్తామా? నన్నూ, నా చెప్పులనూ చూశి నలుగురూ నానామాటలు. ఏమంటే నాది "విడిజోడట" వీళ్ళ మొహం జోడు ఎక్కడ కుదిరిందని, మరి ఇక్కడ కుదురలేదని, వీరి విమర్శనో! నిజానికివస్తే వాళ్ళకూ, వాళ్ళ పెళ్ళాలకూ జోడు కుదిరిందటనా? కుదిరితే దక్కిందటనా? పోనీ ఆ సృష్టికర్తనే అడుగండి రెండు కంఠస్వరాలూ, రెండు ఆకారాలూ ఎక్కడన్నా మరచైనా కలిపినాడేమో. కొద్దిపోలికలో దిగ్భ్రమజెంది యెవరినో మన పరిచితులని భావించి తటాలున సంబంధం కలిగించుకొని పృచ్ఛకు దిగడమూ, తర్వాత తికమకపడి కావడమూ, జరిగీ రాపడినిలిచే రంభాంశ సంభూతలనూ, మాటాడుటకు తోచని మాయానలకూబరులనూ, అప్పుడప్పుడు చూస్తూవుంటాము. ఈ సత్యాన్ని గ్రహించినవాడెనుండే కావచ్చు "ఘోడా, జోడా, నహీమిల్తా" అనే సామెత సంభూతమైంది.

బహుముఖ పాండిత్యమూ, విశాలవిజ్ఞానమూ, గల అయ్యలరాజు నారాయణామాత్యుడే జతల పిచ్చిలోబడి తన హంసవింశతిలో:

"కలికి నీ సిబ్బెంపు గబ్బిగుబ్బలువాని
గడుసు చేతులబట్టి కలచనగునె,
కాంతరో నీ తావికావి మోవిటువాని
కొక్కిదంతంబుల నొక్కదగునె,
చెలువ నీ జిగిమోము గలమోము మరివాని
తొట్టనోరున ముద్దువెట్టదగునె,
కుదతి నీ కనకంపు సొంపుదేహము వాని
కరకు మేనునజేర్చి కలయనగునె,
కులుకు శృంగార రసములు చిలుకు కీలు
బొమ్మవలె నీటుగల దానవమ్మ నీవు
మర్కటము వంటివాడు నీ మగడు తలప
వానితోగూడి రతికేళి బూనుటెట్లు?"

అని, ఆడిపోసుకున్నాడు. ఈలాంటి వాళ్ళ సంఘానికి చేసే అన్యాయాన్ని సహించకనే "ఓరుపులేనట్టిడు లెప్పుడున్ గలరు ధూర్తుల్ సర్వవర్ణంబులన్" అని, నవ్యకవ్యగ్రణి జాషువా జాడించినాడు.

తిన్నయింటి వాసాలు లెక్కించే తీట గుణాలుగూడా ఉంటాయి కొన్ని. "జోడు మాంచి సొగసుగా కుట్టించుకున్నావోయ్" అన్నాడు నిన్న మా యింటికి వచ్చిన పాతచుట్ట మొకాయన.

"ముండలూ, ముచ్చెలూ, ముద్దుగా కనిపిస్తే మంది కళ్ళు మండుతయి బావా! అని యుక్తిగా ఉక్తికి ప్రత్యుక్తి చెప్పి తప్పుకున్నాను.

మళ్ళీ ప్రొద్దున మా హెడ్మాష్టారు "కోరి కోరి కొన్నట్టుంది రెడ్డిగారు ఈ కోడెల జతను" అన్నాడు నా వెనుకాలాబడి గడపదాటుకుంటూ.

ప్రార్థనా సమయం కావున పరధ్యాన్నంలో నుండి అప్పుడే తేరుకొంటూన్న నేను ఆ వాక్యంలోని అంతర్యం గ్రహించక ఏమో! అని ఆయనకు అడ్డుతిరిగి నిలిచాను.

అధో దృగ్వ్యాంఛిత మగుచున్న ఆతని ముఖమండలం అదోరకమైన హాసన ప్రదర్శనం గావించి నాతట్టు చూసింది.

"కోడెలూ, కొనటం, ఎవరూ?" అని అడుగుతున్నాడు మా సహోపాధ్యాయుడు మరొకడు.

విధిగా ఉభయులకూ ఉత్తరం చెపాల్సి వచ్చింది.

"ఆఁ నేనే యేదో చెవ్వా, కొమ్మా, వాటంగా చూస్తాను బ్యారం చేస్తాను వలపలా దాపలా తారాతమ్యం తక్కువగా పాటిస్తాను లెండి" అన్నాను ధ్వని ప్రధానమైన ఆతని వాక్యాన్ని వివరిస్తూ.

"అంటూ ఎన్నిరోజులనుండి సాగిస్తున్నారు; ఈ విడిజోడు వ్యాపారం" ఇది మా మాష్టారు దుబారా సవాల్.

"జోడు విడిపోయినప్పుడల్లా ఇట్లే చేస్తుంటాను" అని జవాబిచ్చాను. ఆ శబ్దాల జతనే వలపలిదాన్ని దాపటికి త్రిప్పి.

అందరం నవ్వుకుంటూ ఆయా క్లాసుల్లోకి వెళ్ళి హాజరీ పుకార్ చేసి నిత్య కార్యక్రమంలో పడ్డాము. ★


# రత్నపురుషపేష్యం

(WITH CALCIUM & GOLD)

సువర్ణము మొదలగు భస్మములు చేర్చబడినవి విక్లైక, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము అత్యుష్ణము, గుండెదడ, కాళ్లతీపులు మొదలగు సమస్త మేహములుహరించి బలమును, కాంతిని, నరముల పటుత్వము, అపరిమిత ధాతుపుష్టి యిచ్చును. అనేక యోగ్యతాపత్రములు గలవు.

20 తు డబ్బి రు. 3-12-0 పోస్టేజి 1-0-0

అడ్వాన్సుగా పంపవలెను.

ఇండియన్ మెడిసన్ హౌస్,

లక్ష్మీటాకీసు రోడ్డు - విజయవాడ—2.

## నపుంసక తైలం

అంగనరములు బలహీనతచెంది చిన్నదైన తిరిగి యథాప్రకారమై పూర్తి సౌఖ్యమును అనుభవించుటకు 48ఏండ్లుప్రఖ్యాతి చెందిన గ్యారంటీ మందు. 1 సీసా రూ 10/-లు. వి. పి. రూ 1-4-0

కావలసినవారు రు 1/4 ముందుగా పంపేది.

డా॥ రత్నం సన్సు మెడికల్ హాల్,

మలక పేటబిల్డింగ్సు, హైదరాబాదు-దక్షిణ

అమృతమువంటి

## అనంగ ప్రభాయాకుతి

సుందరమైన యౌవ్వనానికి ప్రకాశవంతమైన తేజస్సుకు ఉత్తమమైనది. ధాతువును గట్టిపరచి వృద్ధిచేయును బలహీనతచెందిన నరములకు శక్తినిచ్చి పటుత్వమును చేకూర్చును సుఖమైన దాంపత్యజీవితమునకు ఉత్తరవాదముగలసంజీవి. 30 మాత్రలు రు. 10, 15 మాత్రలు రు. 5.

మదనమంజరి ఫార్మసీ

184, తైనాబజారు రోడు. మద్రాసు—1.


బెజవాడ-శ్రీనివాస మెడికల్‌స్టోర్సు-పాత్రురోడ్డు

రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో మెయిన్‌రోడ్డు

నెల్లూరు: ఆర్యన్ ఫార్మసీ-ట్రంకురోడు.

ఇతర కేంద్రాలలో ఏజెంట్లు కావాలి

## నారసింహ లేహ్యము




బంగారు చేర్చబడినది. మేహము, నిక్లైక, నిస్సత్తువ, శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 8-4-0 పోస్టేజి 15 అ.

పి. కె. వి. & కంపెని. "ఆయుర్వేదసమాజం"

పేరిదేపి-నెల్లూరు జిల్లా.